

# సరికొత్త సరాగం

సాయంత్రం ఐదు గంటలయింది.

అప్పుడే కాలేజీలు విడిచిపెట్టారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్ రోడ్డంతా కాలేజీనించి యిళ్లకు తిరిగిపోయే విద్యార్థి విద్యార్థినులతోను, పగలంతా పనిచేసి అలసిపోయి నీరసంగా యింటికి వెళ్తున్న గుమాస్తాలతోనూ, షికారుగా ముస్తాబయి యిస్త్రీమడతే నలగకుండా సైకిళ్ల మీద పోతూ ఆడపిల్లలను ఫాలో అవుతోన్న పోకిరీలతోనూ, సరదాగా కబుర్లు చెప్పుకుంటూ పబ్లిక్ గార్డెన్స్కి పోతున్న జంటలతోనూ, వివిధ రకాల వాహనాలమీద తిరుగుతున్న ప్రజలతోను కిటకిటలాడి పోతున్నది.

అప్పుడే కెమిస్ట్రీ ప్రాక్టికల్సు ముగించిన రత్నకుమారి చకచకా లేడీస్‌కి వెళ్లి పోతున్నది. ఇంతలో వెనకనించి 'హల్లో మై డియర్ రత్నకుమారీ, యివాళ్ల యింత లేటయిందేం?' అని ప్రశ్నించాడు రంగారావు. రంగారావు కూడా రత్నకుమారి చదివే కాలేజీలోనే చదువుతున్నాడు. 'రత్నకుమారి చాలా అందంగా వుంటుంది. ఎంత అందంగా వుంటుందంటే బుడుగువాళ్ళ అమ్మ రాధకన్నా, రెండుజడల సీతకన్నా, అశ్వత్థామ గారి సురేఖకన్నా కూడా బాగుంటుంది. అందుకని ఆ కాలేజీలో మొగపిల్లలంతా ఆ అమ్మాయిని 'కాలేజ్ బ్యూటీ' అన్నారు. కొబట్టి కాలేజీలో వుండే మొగపిల్లల కళ్లన్నీ ఆ అమ్మాయిమీదే వుంటాయని వేరే చెప్పక్కర లేదు. మరి అంత అందమయిన అమ్మాయి అంతా బుద్ధిమంతురాలు గదా! అలాగే రత్నకుమారి కూడా ఎంతో మంచిదన్న మాట. ఇక ఆ అమ్మాయిని ప్రేమిస్తున్నవారిలో రంగారావుది ప్రథమ స్థానం. ఆమె నిజ తించుకున్నా ఎంతమాత్రం బాధపడక రోజూ ఆమెను ప్రేమభిక్ష పెట్టమని ప్రార్థించడమూ ఆమెను వాళ్ళ ఇంటిదాకా బాడీగార్డులా వెంట నిష్ప్రయోజనంగా తిరిగి రావడం రంగారావు దినచర్యకి హైలైట్.

'ఏయ్ మిస్టర్, డియర్ గియర్ అంటూ ఏమిటా మాటలు నడిరోడ్డు మీద, అంతమాత్రం సిగ్గులేదూ' అంది రత్నకుమారి కోపంగా.

"సిగ్గులేదో" అనగా అచ్చతెలుగులో ఎంతమాత్రమూ లేదు అని అర్థం. అయినా నూటికి నూరుపాళ్లు మగవాడ్నయిన నాకు సిగ్గెందుకు చెప్పు" అన్నాడు రంగారావు.

'మిస్టర్ అతిగా వాగక ఇక్కడ్నించి దయచెయ్యండి. ఇన్నాళ్లూ ఎందుకులే అని చూస్తున్నాను. ఇకమీద మీరీవిధంగా ప్రవర్తించారంటే ప్రిన్సిపాల్‌కి రిపోర్టు ఇవ్వాల్సి వుంటుంది జాగ్రత్త' అంది.

'తప్పకుండా యివ్వు కో రత్నకుమారి. నేను ఏం తప్పు చేశాను గనక భయపడడానికి, అందమైన అమ్మాయిని చూసి పురుష సహజంగానే ప్రేమించాను, ఆమెని కూడా ప్రేమించమని ప్రార్థించాను. అంతే కదా.

ఇందులో తప్పేమిటో నువ్వే చెప్పు' అన్నాడు రంగారావు.

'ప్రేమించాడ, అయినా కాలేజీలో అడుగుపెట్టిన ప్రతివాడికీ యిదొక జబ్బయి పోయింది.'

'అయ్యంగారీను ప్రతిపాదనగారూ. ఎంత మాటన్నావు రత్నకుమారీ. ఇంతవరకు అనగా కాళిదాసుగారి కాలంనుండి నేటి కొంపెల్లరావు, కవసాహిత్యం వరకు మీ జాతికి పవిత్రప్రేమను పట్టుకొని జబ్బన లేదు. అందులోనూ నిష్కళంకమైన నా ప్రేమను జబ్బంటావా! ఈ మాట అన్నది నీవుగాబట్టి వూరుకున్నాను. ఇంకొకరయితే ఏంచేసేవాడినో నాకే తెలీదు' అన్నాడు రంగారావు రత్నకుమారి మాటలు కర్ణకఠోరంగా.

'ఇంతోటి ఇంచుమించుగాని మాటాలకస్యల కానివి, యిక్కడినించి మర్యాదగా దయచెయ్యండి లేకపోతే...' అంది రత్నకుమారి కోపంగా.

'ఆఁ లేకపోతే'

'లేకపోతేనా, ప్రేమగీమ అంటూ నా వెంబడిపడితే నడిరోడ్డుమీద చెంప పగల కొట్టాల్సొస్తుంది' అని సీరియస్‌గా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయింది రత్నకుమారి.

మరీ రాష్ట్రగా మాట్లాడేటప్పటికి నిరుత్తరుడైపోయాడు రంగారావు. ఆమెను వెంటాడేందుకు ధైర్యం చాలలేదు. అందుకని నిరుత్సాహంగా తన రూం దారి పట్టాడు.

* * *

తను వాడికెళ్ళగానే విసురుగా పుస్తకాలు టేబుల్ మీదకి గిరాటేసి, మౌనంగా కుర్చీలో కూర్చుంది రత్నకుమారి. రోజూ ఎంతో సరదాగా కబుర్లు చెబుతూ హుషారుగా వుండే రత్నకుమారి ఆ రోజు అంత నిరుత్సాహంగాను కోపంగాను వుండేసరికి కారణం ఏమిటో అని తికమకపడుతున్నారు ఆమె రూంమేట్సు గిరిజ, వనజలు.

'ఏమే యివాళ ప్రాక్టికల్స్ ఏమయినా తప్పా. చేసావేంటే అంత చిరాగ్గావున్నావు' అంది గిరిజ సంగతి తెల్సుకోందామని.

'లేదు' అని ముక్తసరిగా సమాధాన మిచ్చింది రత్న.

'మరి నువ్విట్లా వుండటానికి కారణం ఏమిటి' అని తిరిగి ప్రశ్నించింది గిరిజ. రత్న ఏమీ సమాధానం చెప్పకుండా మౌనంగా కూర్చుంది. ఇంతలో ప్రక్కగదిలో వున్న అంబుజం, సరోజ, పద్మావతివాళ్లు వచ్చారు.

'ఏమిటి అంతా నిశ్శబ్దంగా కూర్చొని దీర్ఘంగా ఆలోచిస్తున్నారు' అంది నవ్వుతూ సరోజ.

'ఏమీ లేదు. ఇవాళ ఏమి జరిగిందోకాని మారత్న ఏమీ మాట్లాడకుండా మౌనంగా కూర్చొంది. కారణ మడిగితే చెప్పడంలేదు' అంది వనజ.




'ఓస్ ఇంతేకదా. ఇంత చిన్న విషయానికి అంత ఆలోచనెందుకు? రత్న చెప్పక పోతేమాత్రం ఏం? ఎన్నో డిటెక్టివ్ నవలలు చదివిన మనం కనుక్కోలేమా. చూడండి నే కనిపెట్టేస్తాను కారణం' అంది అంబుజం. అంబుజం మాటలకి అంతా పక్కున నవ్వారు.

'ఉష్. నవ్వకండి. డిటెక్షను చేసేటప్పుడు నవ్వకూడదు...ఆఁ రత్నకుమారి ఎందుచేత చికాకుగా వుంటుంది కొంచెం ఆలోచించండి. ఆఁ తెలిసిపోయింది. ఇవాళ మన అమ్మాయిగారు ప్రాక్టికల్స్ తప్పు చేసి వుంటారు. అందుకని సదరు డిమాన్‌స్ట్రేటరు రిపీట్ చెయ్యమనుంటాడు. అందుకే యీవిడగారికి చిరాకు' అంది అంబుజం ఏదో పెద్ద సమస్య సాల్వ్ చేసినట్టు మొహంపెట్టి.

'కాదుట' అంది గిరిజ.

'కాదూ. అయితే మరేవిటయ్యుంటుం దబ్బా. ఆఁ. ఏమయినా డబ్బు పోయుంటుం దేమో. ఊహూఁ అయ్యుండదు. మరేవి టబ్బా' అంటూ అటుయిటూ పచార్లుచెయ్య సాగింది అంబుజం. ఇంతమంది ఇన్ని మాటలు మాట్లాడుతున్నా రత్నమాత్రం మౌనంగానే వుంది.


'అప్పుడే మరచిపోయాను. రోజూ రత్న వెంబడి యింటిదాకా వచ్చే రంగారావు యివాళ వచ్చినట్టు లేదు' అంది గిరిజ.

'ఆఁ మంచి క్లూ అందిచ్చావు. రత్న విసుగు అందుకే అయ్యుంటుంది. నేనంటానుకాని రత్నకి అతనిమీద ప్రేమ లేదనా. అందుకే రోజూ యింటిదాకా వచ్చే ప్రియుడు రాలేదని విసుగ్గా వుంది అమ్మాయిగారికి. అవునా' అంటూ రత్న భుజాలు పట్టుకొని వూపింది అంబుజం.

'ఛీ ప్రియుడే. ఇవాళ అతనికి బాగా బుద్ధిచెప్పి పంపానులే' అంది కోపంగా రత్నకుమారి అంబుజం చేయి తీసేస్తూ.

'ఏంచేసావేంటి' అంది ఆత్రుతగా సరోజ.

'ఈసారి నా వెంబడిపడితే నడిరోడ్డుమీద దేహశుద్ధిచేసి పంపిస్తానన్నాను. అప్పటితో ఇవతలకి వెళ్ళిపోయాడు పాపం రోమియోగారు' అంది రత్న.



# పరమ మహర్షుడు పాస్టర్‌నాక్

"ఉన్న నిజాన్ని ఉన్నట్లుమాట్లాడే మార్షుడు ప్రతి తరంలోనూ ఒక్కొక్కడు అవసరం."

పైమాటకు సాక్షీభూతమైనదే గత వారం మరణించిన బోరిస్ పాస్టర్‌నాక్ జీవితం. ఉన్న మాట అన్నందుకు కన్న వారికి దూరమైనా, ప్రపంచంలో నిజం ఆరాధించబడిన చోటల్లా పాస్టర్‌నాక్ పూజలందుకున్నాడు.

అతను సుధాకి వంచనలేకుండా చేసిన ప్రయత్నం 'డాక్టర్ ఝివాగో' అనే ప్రసిద్ధనవలరూపంలో అంతర్జాతీయ ఖ్యాతి సార్జించింది. ఇరవై భాషలలోకి అనువదించబడిన ఈ గ్రంథం విపరీతంగా ప్రపంచ ప్రజకొన్నారు.

కమ్యూనిజం నిజంకాదనడమే ఈ గ్రంథమని రాజకీయవేత్తలు కొందరు కొట్టివేశారు. "అదినిజంకాదు-వ్యక్తిగా జీవించడానికి మానవుడుచేసే నిరంతర ప్రయత్నమే దీనికథావస్తువు" అని పాస్టర్‌నాక్ పదేపదే చెప్పినా విన్నవాళ్లు లేరు. రష్యాలో ఇది ముద్రణాకృతే పొందలేదు.

'డాక్టర్ ఝివాగో' రచనకు1958లో నోబెల్ బహుమానం పాస్టర్‌నాక్ పుచ్చుకున్నందుకు రష్యన్ పత్రికలు అతన్ని "ధూందనుడు", "ద్రోహి", "పంది" అని వర్ణించినాయి. ఈ దీవనలు పొందిన పాస్టర్‌నాక్ మానవత్వం ఆ బహుమానం నిరాకరించింది.

జీవితంలో ఎన్నడూ హృదయమూ, గుండెబలమూ కరువుకాని ఈ మహారచయిత ఇక సంవత్సరానికి తాను పోతానగా తనపరిస్థితిని ఇలా వర్ణించాడు:–

"జాలికరిగే ద్రోహలేని
చిలుకను నే పంజరాన
నేడో రేపో మాపో
ఎపుడో నా కిక విముక్తి".

గుండెపోటు, ఊపిరితిత్తులలో పుట్టకురుపు రెండూ కలిసి ఈ మహాకవి మహాప్రస్థానానికి దారిచూపించాయి.

చనిపోయే నాటికి పాస్టర్‌నాక్ మాస్కోకు పదిహేనుమైళ్ళ దూరంలో పెరెడెల్కినో అనే పల్లెటిదిక్కున రష్యను కార్మికుల జీవితగాథను సంబంధించిన నాటకం వ్రాస్తున్నారు.

పాస్టర్‌నాక్ నిజం మనిషి–నిజంగా మనిషి—నిజం, ఆయన శాశ్వతుడు.

# సరికొత్త సరాగం

'ఎంతపనిచేసావు. సాటి క్లాస్‌మేట్ అనే జ్ఞానంకూడా లేకుండా అంతమాట ఎట్లా అన్నావు రత్నా? పాపం అత ఎంత బాధపడతాడో ఆలోచించావా?' అంది వనజ. అప్పన్నట్లు అంతా తలయూపారు.

'పాపంట పాపం. అతనేనా అంత బాధపడేది. నేనూ మనిషినే, రోజూ నా వెంబడి బడిగోడవచేస్తుంటే నేనుమాత్రంబాధపడనా? అయినా నేను ప్రేమించను పొమ్మంటున్నా నావెంబడిపడ్డం తప్పుకాదా?' అంది రత్న.

'ఒకవిధంగా తప్పేననుకో. అయినా అతనుమాత్రం ఏమన్నాడు. నీ అందాన్ని చూసి ప్రేమించానన్నాడు. నిన్నూ ప్రేమించమన్నాడు. పాపం ప్రేమించమని రోజూ నీ వెంబడి బడిన పడ్డంచే నాకెంతో జాలివేసేది అటువంటివాడ్ని నువ్వు ఆ విధంగాఅంటం నాకేం నచ్చలేదు. అయినా అంత ప్రాధేయపడుతూ ప్రేమించమని అడిగే మగవాడ్ని తోసెయ్యడం నాకు ఎంతమాత్రం నచ్చలేదు' అంది సరోజ.

'ఏమో నాకు అతనిమీద ప్రేమలేదు. అంత ప్రయత్నించినా [illegible] లేదు. 'నిన్ను ప్రేమించను' అని అతనితో లక్షసార్లు చెప్పాను. అయినా నా వెంబడి బడితే నన్నేం చెయ్యమంటారు? అంది అంతా అతన్నే సమర్థిస్తున్నారనే వుక్రోషంతో రత్న.

'ఏమోనమ్మా ఇద్దరిద్దరే మొండాళ్లు' అంది సరోజ.

'అదికాదే రత్నా. నువ్వంత ఛీదరించుకుంటానికి అతనేమి అంత తెలివి తక్కువవాడుగాని అందవిహీనుడుగాని కాడే' అంది గిరిజ.

'కాకపోవచ్చు. కాని నాకుమాత్రం అతనిమీద ప్రేమలేదు' అంది రత్న.

'మరయితే ఎవరిమీద వుందంటావు' అంది అంబుజం.

'ఎవరో ఆకాశరామన్నమీద. ఎవరో యీమధ్య 'రవీంద్ర' అనే పేరుతో కథలు రాస్తున్నారుచూడు అతన్ని ప్రేమించేసిందట మన అమ్మాయిగారు. అంది గిరిజ. ఈ మాటకి అంతా ఘొల్లున నవ్వారు. రత్న సిగ్గుతో తలవంచుకొంది.

'నిజమేనా?' అని ప్రశ్నించింది అంబుజం. రత్న మాట్లాడకుండా తలవంచుకుంది.

'ఛలేదానివి రత్నా. రోజూ మన కళ్ళముందర తిరుగుతూ ప్రేమించమని ప్రాధేయపడేవాడిమీద ప్రేమలేదు కాని, ఎవరో వూరుపేరులేనివాడ్ని ప్రేమించావా? నీకసలు ప్రేమించడం తెలుసా అని నా అనుమానం. అసలు మనిషిని చూడకుండా ఎట్లా ప్రేమించావు? ఒకవేళ ప్రేమించినా వూరూ పేరూ తెలీకుండా ఎలా పెళ్లి చేసుకొందామనుకున్నావు? అదీగాక అతనికి పెళ్లి కాలేదని నమ్మకమేమిటి. ఒకవేళ కాకపోయినా నిన్ను ప్రేమిస్తాడని గ్యారంటీ ఏమిటి?' అని చకాచకా ప్రశ్నలవర్షం కురిపించింది అంబుజం. అంతా వాటికి సమాధానా లేమిటి అన్నట్లు చూస్తున్నారు.

'అబ్బబ్బ. ఏమిటే నీ బాధ ప్రశ్నల వర్షం' అంది చిరాగ్గా రత్న.

'నేనడిగినవాటికి ముందర సమాధానం చెప్పు. తరువాత బాధవో మంచివో ఆలోచిద్దాము' అంది అంబుజం.

'ఏమో వాటన్నిటికీ సమాధానాలు నాకు తెలియవు. ఆయన కథలు చాలా చదివాను. ఆ కథల్లో ఆయన మనోహరమైన రచనాశైలీ, ఎంతో గొప్పదైన ఆయన భావనాశక్తి నన్ను ఆయన దాసురాలుగా చేశాయి. ఎందుకో నాకు ఆయనమీద ఎంతో మమకార మేర్పడ్డది. అదే పెరిగి నాకు తెలియకుండానే నా హృదయం ఆయనకు అంకితమైపోయింది. మొన్నీమధ్య ఆయనను గురించిన వివరాలు, అడ్రసు తెలియపర్చమని ఒక ప్రతిక [illegible]

అడ్రసు వారికి సరిగ్గా తెలియదనీ, కాని ఆయన యింకా చిన్నవాడేననీ, వివాహంకూడా కాలేదని రాశారు. దాంతో నాకు యింకా ఆయనమీద ప్రేమ ఎక్కువయిపోయింది. పెళ్ళి చేసుకోదలుచుకుంటే ఆయన్నే చేసుకోవాలనీ లేకపోతే పెళ్ళే మానెయ్యాలనీ నిశ్చయించుకొన్నాను' అంది రత్నకుమారి.

'ఏమీ తెలియకుండా ప్రేమించి, పనికిరాని నిర్ణయాలెందుకు చెప్పు? ఒక వేళ కథలు బాగారాసిన మనిషి బాగుండాలని ఎక్కడుంది. అదీగాక అసలు ఆయన్ని ఎట్లా కలుసుకుంటావో, ఎట్లా పెళ్ళి చేసుకొంటావో నా కర్థం కావడంలేదు. అంతే గాక యీ వెధవ కథలు చదివి ప్రేమించే వాళ్ళని గూర్చి నేనెక్కడా చూడలేదు, విన లేదు!' అంది పద్మ.

'చాలించు పద్మా నీమాటలు. నీకు ఆ కథలోని మాధుర్యం అర్థం కాకపోయినంత మాత్రాన అవి వెధవకథలేనా. ఏది నువ్వు రాయి చూద్దాం ఒక కథ' అంది రత్న.

'అలూ లేదు చూలూ లేదు అన్నట్లు అప్పుడే ఆయన్ని వెనకేసుకొస్తోంది చూడు రాణీ గారు' అంది వనజ. రత్న ఏమీ మాట్లాడ లేదు.

'రత్నా నీమేలు కోరి చెప్తున్నా నామాట విను. తెలియనివాణ్ణి ప్రేమించి ఏంలాభం చెప్పు? అయినా రంగారావుకూడా ఏమీ తీసివేయదగ్గ మనిషి కాదు. మనకి బాగా పరిచయస్థుడు. నిన్ను హృదయపూర్వకంగా ప్రేమించాడు. ప్రేమించినవాణ్ణి అన్యాయం చెయ్యడం న్యాయమేనా చెప్పు. కనుక యిహానయినా రంగారావు మీద ప్రేమ నుంచి 'రవీంద్ర'ని మర్చిపో' అంది అంబుజం.

అది కల్లోగూడా జరిగేపని కాదు. నా హృదయపూర్వకంగా ప్రేమించిన 'రవీంద్ర'ని మర్చిపోవడం నేను బ్రతికుండగా జరగదు. ఇకా ఎవరో బాధపడతారని నా జీవితం నాశనం చేసుకోదల్చుకోలేదు. ఈ విషయంలో మీరు చేతనయితే సహాయం చెయ్యండి. లేదా నోరుమూసుకూర్చోండి' అంది రత్న. ఇంక రత్నతో వాదించి లాభం లేదని అంతా వెళ్ళిపోయారు. రత్న మొహం కడుక్కొచ్చి కాఫీ తాగుతూ అప్పుడే వచ్చిన పత్రికలో 'రవీంద్ర' రాసిన కథలో మునిగిపోయింది.

* * *

'నామాట విను మిత్రమా. ఎంత ఆడదైతే మాత్రం యీ స్వతంత్ర భారతదేశంలో 'ప్రేమబిక్ష' అడిగే ప్రేమికుణ్ణి చెంపపగల కొట్టానంటుందా. అందులో నడిరోడ్డుమీద. ఇటువంటి మాటలు సహిస్తూ ఊరుకోవడం మన మగజాతికే తీవ్రమయిన అవమానం. నామాట విను. రత్నకుమారి కాకపోతే అంత

# గ్రీష్మగీతి

ఏయోగ గ్రీష్మమ్ము - వ్యథా
విస్ఫులింగ వితతమ్ము
అడియాసల వడగాడ్పుల
పిడచగట్టినది గళమ్ము
ఔను చెలీ యిది గ్రీష్మం
కను పడే విభ్రమాలో
కదే రోహిణీ జననం——.

* * *

వేసవి యిది క్రొత్త వంపు
వాచవి గొనుమన్న నాటి
మధుపర్కం కట్టిన మధు
మధుసంపర్కమ్ము——గాథ!
ఆనాంతం నా స్వాంతం
కదలించే మధురగాథ!

* * *

కన్నుల కావేరులలో
గళాన సావేరులలో
కాదిగ! నా ఆలాపన
కాదు సుమా ప్రేలాపన.

* * *

గతం అనే గతం అనా
గతం కదా భవితవ్యం——
ఎడద అనే కడలిలోన
మసిసినదీ ఆటుపోటు——
ఎడబాటే ఎడదపోటు.
వర్తమాన వర్ధమాన
ఆర్తి నాకు మధుగీతం
సంయోగవసంతానికి
సశేషమౌ సంగీతం!

'వేటూరి'

కంటె అందమయిన అమ్మాయిని చూసి నీకు పెళ్ళి చేసే బాధ్యత మాది. నామాట విని దాన్ని మర్చిపో. దాంతో దానితిక్క కూడా కుదుర్తుంది' అన్నాడు మోహన్ రంగారావుని, ఆనాడు సాయంత్రం రంగారావుకీ రత్నకుమారికీ జరిగిన సంభాషణమీద వాళ్ళ రూంలో వచ్చిన చర్చలో.

'మర్చిపోవడమా, రత్నకుమారినా. అది ఎంతమాత్రం జరగదు. చూసిన ప్రతివారిని ఆకర్షించే ఆ అయిస్కాంతంలాంటి కళ్ళూ, ఆమె చిలిపి నవ్వుమొహము నేను ఎంత మరచిపోదామనుకున్నా మర్చిపోలేకుండా వున్నాను. అహా రత్నకుమారి నిర్మలమైన అందం ఏ ప్రబంధనాయికకీ లేదు. అటువంటి అందమయిన రత్నకుమారిని మర్చిపోవడమూ' అన్నాడు రంగారావు.

'అవు అవు. ఏడ్చినట్లున్నది నీ వర్ణన. ఎందుకూ మగపుటక. తంతే నవ్వా సిగ్గులేక పోయ్యాక' అన్నాడు కోపంగా. రంగారావు బిక్కమొహం వేశాడు.

'అదికాదురా మనవాడిపని సానుకూలమయ్యేందుకు ఏమయినా వుపాయం చెయ్యాలిగాని, పూరికే అట్లా అరిస్తే ఏం లాభం చెప్పు' అన్నాడు ప్రసాద్.

'అవున్రా ఆవిడగారు నేను ప్రేమించను పొమ్మంటుంటే మనమేంచేస్తాం చెప్పు. అయినప్పటికీ అధైర్యపడకుండా ఆశతో రోజూ వెంబడిబడి పోతూ నేవుండె. కాని యివాళతో ఆఆశకూడపోయింది. ఇంకేంచేస్తాం చెప్పు. అందుకని ఆ అమ్మాయిమీదనుంచి దృష్టి తప్పించడం వుత్తమం' అన్నాడు మోహన్.

'అమ్మో అది జరిగే పనికాదు. ఆ అమ్మాయిని ప్రేమించినంతగా నే నెవర్నీ ప్రేమించలేదు. ఆ అమ్మాయితో పెళ్ళి జరక్కపోతే పెళ్ళయినా మానతాను లేదా చస్తాను. ఈ నిర్ణయం మార్చటానికి ఆ ఏడుకొండలవాడికి కూడా చేతకాదు' అన్నాడు నిశ్చయంగా రంగారావు.

'ఏడ్చావు లేవోయి. ప్రేమట ప్రేమ. ఇప్పుడు జరుగుతున్నవన్నీ ప్రేమవివాహాలే గావును. అయినా యీ ప్రేమవ్యవహారాలేవో కథల్లో ఏడుస్తున్నాయనుకున్నాంగాని, జీవితంలోకూడా యిటువంటి పని చేస్తావనుకోలేదు. అయినా నిర్ణయాలు, నిశ్చయాలు కథల్లో తప్ప యింకెక్కడా జరగవు నాయనా. కనుక పిచ్చి పిచ్చి వేషాలు మాని రత్నకుమారిని మర్చిపో' అన్నాడు తీవ్రంగా మోహన్. మోహన్, రంగారావు చిన్నప్పటినుంచీ ప్రాణస్నేహితులు. అందుకనే మోహన్ రంగారావుతో సొంతమనిషిలా మాట్లాడుతాడు.

రంగారావు యింకా వాడితో వాదించి లాభంలేదని మౌనంగా పుస్తకంపట్టుకూర్చున్నాడు. అతనిదృష్టంతా ఆనాటి సంఘటన మీదనే వుంది. 'ఎందుకు నేనంటే అంత ఘృణించుకొంటుంది రత్న. నానేమీ అంత అందవిహీనుడు కానే? కొంపతీసి రత్న యింకెవర్నైనా ప్రేమించడంలేదు కదా? ఏ

(60—వ పేజీ చూడండి)

# సరికొత్త సరాగం

(11-వ పేజీ తరువాయి)

అదనంభవం. అటువంటిదేమీ లేదు. లేకపోతే కాలేజీ బ్యూటీనని గర్వమేమో. అయినా అయ్యుండవచ్చు. పోనీ తాను ఆమెను మర్చిపోతే... ఊహూఁ తానాపని చెయ్యలేదు. ఐతే తన కర్తవ్యమేమిటి. మళ్ళీ రోజూలాగా వెంబడిపడటమేనా? ఊహు అదీ లాభంలేదు. మళ్లీ రేపే వెంబడిపడితే ఆ అమ్మాయి అన్నంతపని చేసినా చెయ్యొచ్చు. కనుక కొన్నిరోజులు మానడమే మంచిది' అని నిర్ణయించుకొన్నాడు. ఇంతలో మోహన్ వాళ్లు భోజనాలకి పోతూ రంగారావుని కూడా పిలిచేటప్పటికి వూహాలోకంలోనించి బయటపడి, మౌనంగా వారి ననుసరించాడు రంగారావు.

ఒక నెల తర్వాత.

ఒక రోజు రంగారావు హైద్రాబాదు స్టేషన్ ప్లాటుఫారమ్మీద పచార్లు చేస్తున్నాడు రంగారావు. ఎవ్వరూ తోడు లేకేమో ఎప్పుడూ చలాకీగావుండే మనిషి నిరుత్సాహంగా వున్నాడు. రైలు కదిలేందుకు యింకా ఎంతసేపు పడుతుందా అని తడవతడవకీ గడియారంవేపు చూస్తున్నాడు. 'హాయిగా మోహన్‌వాళ్లతో కలిసి పోయివుంటే బాగుండేది. ఒకడినే అయిపోయాను. ఈపాటికి వాళ్లంతా జగ్గూగాడితో సరదాగా గడుపుతూవుంటారు. రేపటికి నేను కూడ వాళ్లతో వుంటాననుకో. అయినా నా పిచ్చిగాని రేపు జగ్గూగాడెట్లా కలుస్తాడు వాడి పెళ్లి పెట్టుకొని. వాళ్లింట్లో వెట్లా చూస్తారో ఏమిటో' అని తలపోసాగాడు రంగారావు రేపు జరగబో ప్రియమిత్రుడు జగదీశ్వర్ వివాహ గురించి తల్చుకుంటూ. రంగారావు, శ్వరూ హైస్కూలురోజుల దగ ప్రియమిత్రులు. ఇప్పుడు జగదీశ్వర్ రులో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. రంగారావుకి, జగదీశ్వర్‌కి ఎంతో దగ్గర స్నేహమయినా రంగారావు ఒక్కసారిగూ వాళ్లింటికి వెళ్లలేదు. అందుకని అతని అక్కడెట్లా వుంటుందో అని అనుమానంగా వుంది.

ఇంతలో గంట గణగణ మ్రోగింది. రంగారావు త్వరత్వరగా తన పెట్టెవద్దకు వచ్చాడు తన కంపార్టుమెంటులోకి చూసిన రంగారావు ఆశ్చర్యానికి మేరలేదు. కారణం ఏమంటే అతనెక్కిన పెట్టెలోనే అతని ప్రియురాలు రత్నకుమారి కూర్చొనివుం అతని సీటు కెదురుగుండా. అందులో కొసమో యింకెవరూ లేరు. అంతవ నిరుత్సాహంగావున్న రంగారావుకి రత్న చూసేటప్పటికి వుత్సాహం పెల్లుబికిం ఏమయినాసరే యీసారి అయినా ఆమె ప్రేమ సంపాయించాల్సిందే అనుకొన్నాడు. నెలరోజులక్రిందటి సంగతి మర్చిపోయిన రంగారావు. ఇంతలో గార్డు విజిల్ వెయ్యడమూ, యింజను కూతెయ్యడమూ, రంగారావు పెట్టెలోకి దూకడమూ ఒక్కసారి జరిగాయి.

ఎదురుగుండా రంగారావుని చూసిన రత్న కూడా ఎంతో ఆశ్చర్యపడ్డది. కాని యింతలోనే ముఖం చిట్లించుకున్నది 'వెధవపీడ దాపురించిందే' అన్నట్లు.

రత్నకుమారి కనీసం విష్ అన్నా కొయ్యక పొయేసరికి రంగారావు నిరుత్సాహపడ్డాడు. అయినా తేరుకొని 'హల్లో గుడ్ మార్నింగ్' అన్నాడు నెమ్మదిగా.


'గుడ్ మార్నింగ్' అంది రత్న.

'ఏవూరికో వెళ్తున్నట్టున్నారు?' అన్నాడు రంగారావు ఆమెని సంభాషణల్లోకి దింపాలని.

'ఆవిషయాలు మీకనవసరమనుకుంటాను' అంది రత్నకుమారి కరుగ్గా.

రంగారావుకేమీతోచలేదు. మళ్ళీ సంభాషణ ప్రారంభిద్దామా వద్దా అనుకుంటున్నాడు. 'ఆవిడగారు చూడబోతే విసురుగా వుండే. కనుక మౌనంగా వుండటమే వుత్తమమేమో. కాని ఇంతచక్కనిసమయం దుర్వినియోగంచెయ్యడం మంచిదికాదు. ఏమయినాసరే నాకోర్కె నెరవేర్చుకొనితీరాలి ఇవాళ' అనుకొని నిశ్చయించుకున్నాడు రంగారావు.

'పరీక్షలుదగ్గరకొస్తున్నట్టున్నాయి బాగా చదువుతున్నారా' అని తిరిగి ప్రశ్నించాడు



రంగారావు. రత్న నెలాగయినా సంభాషణలోకి దించాలని.

ఈ ప్రశ్నతో రత్నకి విసుగుపుట్టింది. ఎంత వదిలించుకున్నా వదిలేటట్టులేడే వీడు …మనస్సులో అనుకొని పైకిమాత్రం 'ఏదో …న్నా'నని చెప్పి, కాలక్షేపంకోసం …కథలపుస్తకంలో కథ ఒకటి చద…దలుపెట్టింది.

…న్నా, ఎందుకు నేనంటే అలా చీకాకు …తావు. నేను నీకేం ద్రోహం చేశాను …చెప్పు. నీ మనోహరసౌందర్యం నన్ను నీ దాసుడిగా చేసింది. రత్నా నిన్ను నా హృదయపూర్వకంగా ప్రేమించాను. రత్నా నీవులేంది నేను బ్రతకలేను. రత్నా దయయుంచి నా కోర్కె మన్నించి నన్ను ప్రేమించు రత్నా' అంటూ రత్నకుమారి సీటుమీదకెళ్లి కూర్చున్నాడు రంగారావు.

బాగా కథలో మునిగిపోయిందేమోరత్న, …రావు ప్రేమపాఠం మొదలుపెట్టేసరికి …మండిపోయింది. అందులో చొరవతీసు…ని తన సీటుమీదకొచ్చి కూర్చునేసరికి …నకి ఘోరమైన అవమానం జరిగినట్లు భావించింది. 'మిష్టర్. ఏమిటా మీదమీదకొచ్చి సీగోడవ. నీకెన్నోసార్లు చెప్పాను, 'నిన్ను ప్రేమించలేనని, అయినా నావెంబడి తిరగడం ఏం బావుండలేదు. కాలేజీలో చదువుతున్నందుకు అంతమాత్రం సిగ్గుండాలి' అంది కోపంగా రత్న.

'అంతేనా రత్నా' అంటూ రంగారావు చొరవచేసి ఆమె భుజాలు పట్టుకున్నాడు.

'అంతే' అని అతనిచేతులు విసురుగా తీసేసి పక్కకి జరిగి కూర్చుంది.

ఆ సమాధానం, ఆ విసురు రంగారావుకి దుఃఖ-కోపాన్ని కలుగజేసాయి. 'ఎంత అందగత్తె అయితేమాత్రం మగవాడు అంటే అంత చులకనా. ఎట్లాగయినా సరే దీనికి బుద్ధి చెప్పాలి' అనుకొన్నాడు.

రైలు బెజవాడస్టేషనుకు వచ్చింది. రత్నకుమారి, రంగారావులు రైలు దిగారు. రంగారావు మంగళగిరివెళ్లటం కోసరం గుంటూరు రైలు వేపు, రత్నకుమారి బైటకి వెళ్లిపోయారు.

* * *

'హల్లో రంగా కమాన్. తిరిగి ఎన్నాళ్లకు కలిసికొన్నాం మనం'అని ఆప్యాయంగా కౌగలించుకొని లోపలికి తీసుకెళ్లాడు ప్రియమిత్రుడ్ని జగ్గూ.

'ఏరోయి అప్పుడే పెద్దతరహావచ్చేసిందే' అన్నాడు రంగారావు ఛలోక్తిగా.

'ఇంకా అప్పుడే ఏమిట్రా నాయనా రాత్రికి పెళ్లికూడా కాబోతుంటేను. యింకా చిన్నవాళ్లమేనా. ఆఁ అది సరేగాని సంగతులేమిటి.'

'మా దగ్గర ఏముంటాయి నాయినా సంగతులు. ఏమైనా మీరు చెప్పాల్సిందే. ఎట్లాగయినా భావియింజనీర్లు కదా' అన్నాడు రంగారావు నవ్వుతూ.

'భలేవాడివిరా పెద్దవాడవయినా నీధోరణి మారలేదు' అంటూ సిగరెట్టు అందిచ్చాడు మిత్రుడికి జగ్గూ.

'ఇల్లంతా మంచి హడావిడిగా వుందే. ఆఁ అన్నట్టు మరదాలు మనమూర్తా ఏది'

'వూ బెజవాడవెళ్లారు. మళ్లీ మధ్యాహ్నానికల్లా వచ్చేస్తారులే. ఆఁ నువ్వుపైకిపదస్నానం చేసి టిఫిను తీసుకొని రెస్టు తీసుకొందుగాని' అంటూ రంగారావుని తీసికెళ్లాడు జగ్గూ.

మధ్యాహ్నానికల్లా మోహన్, ప్రసాద్ వాళ్లంతా వచ్చారు. సాయంత్రం వరకూ మిత్రులందరికి సరదాగా గడిచిపోయింది హాస్యరయిన మాటలతోనూ, చీట్లపేకతోనూ. సాయంత్రం నాలుగంటలు కాగానే మిత్రుల్ని స్నానంచేసి తయారవమని చెప్పి జగ్గూ కిందకు వెళ్లిపోయాడు. రంగారావు స్నానానికి లేచాడు.

రంగారావు బట్టలు మార్చుకొని తలదువ్వుకోవడంలో నిమగ్నుడయ్యాడు. 'ఏరోయి, గ్లాస్కొపంచా, సిల్కులాల్చీ, ఆఁ అంతా పల్లెటూరి వ్యవహారంలావుందే.' అన్నాడు నవ్వుతూ ప్రసాద్.

'పల్లెటూర్లో యిట్లా వుండక యింకెట్లా వుంటారు కాని తొందరగా తయారవండి కింద కళ్యాం మనవాడ్ని పెళ్లికొడుకుని చేస్తున్నారట' అన్నాడు రంగారావు.

'నువ్వెళ్లి మాట్లాడుతూవుండు నాయనా. మేం కాస్సేపాగి వస్తాం' అన్నారు వాళ్లు.

కింద జగ్గూని పెళ్లికొడుకుని చేస్తున్నారు. 'రారా అలా సిగ్గుపడతావేం, అంతా మనవాళ్లేలే' అన్నాడు జగ్గూ రంగారావుని చూడగానే. రంగారావు గదిలోపలికి అడుగుపెట్టాడు. అక్కడ అతనుచూసిన దృశ్యానికి ఒక్కక్షణం నివ్వెరపోయాడు. ఆశ్చర్యం! రత్నకుమారి జగ్గూ గాడికి పారాయణ పూసిందేమిటి! అనుకొన్నాడు.

లోపలికి అడుగు పెడుతున్న రంగారావుని చూడగానే రత్నకుమారి అక్కడనుంచి వెళ్లిపోయింది.

జగ్గూ ఇదేం గమనించకుండా 'రావయ్యా బాబూ అంతేం' అలా అక్కడే నుంచుంటావే మిత్రా! అని జగ్గూ పిలిచేసరికి రంగారావు యీలోకంలోకొచ్చాడు. అతని ప్రక్కనువెళ్లి పక్కనే వున్న కుర్చీలో కూర్చున్నాడు. రత్నకుమారి ఎవరో జగ్గూకేమవుతుందో తెలుసుకోవాలనిపించింది రంగారావుకి.

'అరేయ్ జగ్గూ యిందాక నీకు పారాయణ పెడుతోందే, ఆ అమ్మాయి ఎవరూ?' అన్నాడు రంగారావు.

'మా చెల్లెలు'

'మీ చెల్లెలా?'

'అవును. ఏ అట్లా ఆశ్చర్యపడతావు?'

'ఆఁ ఏంలేదు ఎక్కడో చూసినట్లుంటేను'

'ఓహో! అదా సంగతి. మా రత్న కూడా హైదరాబాదులోనే B. Sc. చదువుతున్నది. ఒకవేళ కాలేజీలో చూశావేమో. మా చెల్లెలు భలే తెలివైన పిల్లలే' అన్నాడు చెల్లెల్ని గురించి జగ్గూ.

దాంతో రంగారావుకి నెత్తిన పిడుగు పడ్డట్లయింది. 'తనకీ రత్నకీ మధ్యవున్న గొడవల్లో తానిక్కడ వుండటం శ్రేయస్కరంగాదు. చెల్లెల్ని ఏడిపించాడంటే వూరుకునే అన్న ఎవడు? అందులో యీమె ప్రియమిత్రుడి చెల్లెలు. తనపైనేమో మరీ చెడ్డ అభిప్రాయముంది. వున్నవీ లేనివీ కల్పించి చెప్పినా చెప్పచ్చు. చెప్పచ్చు ఏమిటి చెప్పితీరుతుంది. కనుక యిక్కడ వుండి అపఖ్యాతి తెచ్చుకొనేకంటె జారుకోవడం వుత్తమం అనుకున్నాడు 'సరే యిప్పుడే వస్తా' అంటూ బైటకి వెళ్లిపోయాడు రంగారావు మిత్రుడు పిలుస్తున్నా వినిపించుకోకుండా.

రంగారావటు వెళ్లగానే ప్రవేశించింది రత్నకుమారి.

'ఎవరన్నయ్యా అతను'? అంది తెలీనట్లు.

'మా డియరెస్టు ఫ్రెండులే రంగారావని హైద్రాబాద్‌లోనే B.Sc చదువుతున్నాడు. నాకు అతనికీ హైస్కూలు రోజుల దగ్గరనించీ మంచి స్నేహం. భలే తెలివయినవాడు, ఎంతో మంచివాడు,


"కిర్లోస్కర్-ఇండియామాన్"
5 హార్సు పవరు ఆయిలు యింజన్లు
"కిర్లోస్కర్"
ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్లు, క్రషర్లు
వివరములకు: డిస్ట్రిబ్యూటర్సు:
వినపాముల సీతారామయ్య & కో.,
పార్కు రోడ్ — విజయవాడ-1.
పోస్టుబాక్సు నెం. 77. ఫోన్: 868.



# సరికొత్త సరాగం

'ఆఁ, కనిపిస్తూనేవుంది' అంది వ్యంగ్యంగా రత్న అతని మాటలకి అడ్డువస్తూ.

'భలేదానివిలే నీకేం తెల్సు అతని సంగతి. ఆఁ అన్నట్లు మావాడు మంచి రచయిత కూడా' అన్నాడు జగ్గూ.

'ఆహాఁ. కాని నే నెక్కడా చదవలేదే ఆ రచయితగారి రచనలు' అంది రత్న.

'చదవలేదా. గ్రేట్ ఇన్‌సల్ట్. ఈ రోజుల్లో "రవీంద్ర" కథలు చదవనివాళ్లు ఉన్నారంటే యిహ వాళ్ళనిగురించి చెప్పేదేం' అన్నాడు జగ్గూ.

'మరి యీయన పేరు రంగారావు కదూ' అంది నివ్వెరపోతూ రత్న.

'అవునూ. "రవీంద్ర" అతని పెన్ నేమ్' అన్నాడు.

ఆ మాటలు రత్నకుమారికి ఎలెక్ట్రిక్ షాక్‌లా తగిలాయి. తన అభిమానరచయితని, తన హృదయం చూరగొన్న వ్యక్తినా తానిన్నాళ్లు ఛీదరించుకొంది అని బాధపడసాగింది రత్న.

'ఏమిట్రా కొంప మునిగిపోయినట్లు పరిగెత్తుకొస్తున్నావ్' అన్నాడు ఆయాసపడుతూ వచ్చిన ప్రసాద్‌ని చూసి జగ్గూ.

'కొంప మునగటమేఁభాయీ, నీతో మాటలాడుతూవుంటాను. మమ్మల్ని కూడా స్నానంచేసి రమ్మన్న రంగా, మేము బట్టలు మార్చుకుంటున్నప్పుడు సీరియస్‌గా వచ్చి, నాకొక చీటి చేతిలోపెట్టి అది నీ పెళ్లిలో చదివించమని చెప్పి, తన పెట్టె తీసుకొని మేం ఎంత చెప్తున్నా వినకుండా వూరికెళ్లిపోయాడు' అన్నాడు ఆయాసపడుతూ ప్రసాద్.

'ఊరికా, నిజమేనా?' అన్నాడు ఆశ్చర్యంగా జగ్గూ.

'అవును. నిజమే. నమ్మకం లేకపోతే పైకొచ్చి చూడు' అన్నాడు ప్రసాద్.

ప్రక్కనేవుండి యీ మాటలు వింటున్న రత్న యేడవసాగింది. ఇది చూసి జగ్గూ అయోమయంలో పడిపోయాడు. 'ఇదమిటే మా స్నేహితుడు వెళ్తే నువ్వేడుస్తావు? వాడేమో ఏం కొంప మునిగిందనో చెప్పకుండా వెళ్ళాడు. నాకేమీ అర్థం కావటం లేదు' అన్నాడు జగ్గూ.

అంతవరకూ రత్నని గమనించని ప్రసాద్ 'ఓహో మీరా. ఇక్కడున్నారేమిటి?' అన్నాడు.

'ఇది నీ కెట్లా తెలుసురా. మా చెల్లెలు' అన్నాడు జగ్గూ.

'మీ చెల్లెలా?'

'అవును.'

'మా క్లాస్‌మేట్ లే.' అని 'ఇప్పుడే వస్తానంటూ' నిష్క్రమించాడు ప్రసాద్.

'రత్నా, నువ్వెందుకేడుస్తున్నావు చెప్పు. అబ్బ చెప్పమంటే నీక్కాదూ. అలా కారణం చెప్పకుండా ఏడుస్తే మాకేం తెలుస్తుంది చెప్పు. తొందరగా చెప్పాలి మరి. మళ్ళీ పెళ్లివారొచ్చే వేళవుతున్నది' అన్నాడు చెల్లెల్ని లాలనగా జగ్గూ.

'చెబుతానుగాని, నాకొక సహాయం చేసిపెడ్తానని వాగ్దానమివ్వాలి' అంది రత్న ఏడ్పు దిగమ్రింగాలని ప్రయత్నిస్తూ.

'అలాగే. నాకు చేతనయినంతవరకూ తప్పక చేస్తాను.'

'ఆయన వెళ్లిపోవడానికి కారణం నేనే అన్నయ్యా'

'నువ్వా'

'అవునునిజంగా నేనే' అంటూ రత్న తనకీ రంగారావుకిమధ్య జరిగిన తతంగమంతా పూసగ్రుచ్చినట్లు చెప్పి 'నేను మనసారా ప్రేమించినాయన యీయనే అని తెలుసుకోలేక యీయన్ని నానామాటలు అని అవ

> అతను : క్షమించాలి. మా కోడి మీ పెరటిలోకి వెళ్ళి వంగ నారు అంతా తొక్కి నాశన చేసింది.
>
> ప్రక్కయింటి యాజమాని : ఫరవాలేదు లెండి. మా కుక్క మీ కోడిని తినేసింది.
>
> అతడు : అలాగా! యింతకు ముందే మీ కుక్క మా బండి క్రిందపడి చచ్చింది లెండి.

మానపర్చాను. నాకు తెలుసు ఆయనకి నా మీద బాగా కోపమొచ్చివుంటుంది. ఆయన నన్ను క్షమించరన్నయ్యా క్షమించరు. అన్నయ్యా నిన్ను వేడుకుంటున్నాను. నా పొరపాటు తెలియపర్చి, ఆయనకి నేనుచేసిన అవమానానికి కాళ్లమీదపడి క్షమాపణ చెప్పుకుంటానని చెప్పి, ఎట్లాగయినా ఆయతో నా వివాహం జరిగేటట్టు చూడు. లేదా నేను చచ్చిపోతాను' అంది ఏడుస్తూ రత్న.

'ఛీ, యిటువంటి సమయంలో అవేం మాటలమ్మా. జరిగిందేదో జరిగిపోయింది. పొరపాటు అనేది ఎవరికయినా వస్తుంది. నేను తప్పక నీకోర్కె తీరుస్తాను. వాడు నా మాట కాదనడు. నాకా నమ్మక ముంది. అసలు వాడు చిన్నప్పటినుంచి ఎట్లాగయినా మీయిద్దరికీ వివాహం జరిపించి వాడితో స్నేహాన్ని బంధుత్వంగా మార్చుకోవాలని వున్నది. అది నేటికి నెరవేరింది.' అన్నాడు చెల్లెల్ని ఓదారుస్తూ జగ్గూ. దాంతో రత్నకుమారి దుఃఖం [illegible]చింది.

'అరె యిప్పుడే ట్రయినుంది. వెళ్ళాడబ్బా వాడు' అన్నాడు గడి చూస్తూ జగ్గూ.

'ఏమో మరి' అంది రత్న.

'బహుశా వాడు స్టేషనులో వుండవుంటాడు. వుండు నేను పోయి వాడ్ని పిల్చుకవస్తాను' అన్నాడు జగ్గూ.

'ఇప్పుడా' అంది రత్న.

'అవును' అంటూ కాళ్ళకి పారాణితోనే బయటకెళ్ళాడు జగ్గూ.

ఇక జరగబోయేదంతా మీకు తెలిసినదే. ఒక శుభముహూర్తాన రంగారావుకీ కుమారికీ వైభవంగా వివాహం [illegible] పోయింది.

శోభనంనాటి రాత్రి.

బాల్కనీలోనించి లోపలకొచ్చాడు రంగారావు. అంతక్రితమే అక్కడకువచ్చిన రత్న అతనక్కడ లేకపోవడంతో కుర్చీలో కూర్చుంది. రంగారావు తన్నేమంటాడో అని రత్నకుమారికి భయంగా వుంది.

రంగారావు మెల్లగా కుర్చీవెనక కేగి ఆమె పూలజడలోని కమ్మటి వాసనల్ని పీలుస్తూ మైమరచి 'రత్నా' అన్నాడు లాలనగా. ఉలిక్కిపడి సిగ్గుతో లేచి నుంచుంది రత్న.

'అంత భయపడతావేం రత్నా. నేనేమయినా కొత్తవాణ్ణా.' అంటూ ఆమె భుజాలుపట్టుకు కుర్చీలో కూచోబెడుతూ తనుకూడా ఆమె ప్రక్కనే కూర్చున్నాడు రంగారావు. రత్న సిగ్గుతో తలకాయ వంచుకు కూర్చున్నది.

'రత్నా యింకా సిగ్గేనా. అందుకనే మునపెద్దలు 'స్త్రీకి సిగ్గే సింగారమన్నారు.' సరేగాని రత్నా ఇప్పుడు నువ్వెంత అందంగా వున్నావో తెల్సా. అబ్బ నేను వర్ణించలేను. కాని ఒకటిమాత్రం నిజం. నీముందర అజంతాశిల్పాలు కూడా సిగ్గుపడాల్సిందే...' అని యింకా ఏమేమో అనబోతూవుండగా

'చాల్లెండి మీ వర్ణనలు' అంది చిరుకోపం నటిస్తూ రత్న.


'అంతేకదా బ్రతికిపోయాను. కొంపతీసి చెంప వగలగొట్టానంటావేమో అని భయపడిపోయాను' అన్నాడు భలో[illegible]గా రంగారావు.

ఆ మాటతో రత్నకుమారికి గతం అంతా జ్ఞప్తికివచ్చి కళ్లంబడి నీళ్లు వచ్చాయి.

'ఛ, అదేమిటి రత్నా' అన్నాడు రంగారావు ఆమెగడ్డాన్ని పట్టుకొని.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

# నుడికట్టు - 7



దయుస్తకమును పరిశీలించి

దండి; పద్యంలోని భాగం

స్తుంది.

సుతుకము.

క తరగకపోతే కోపం తెలు

స్తుంది !

కాస్వరకం తూలిక.

...రులోని ఒక తీర్థవిశేషం.

...లోని చివర అక్షరంతీస్తే

...లు వాయువిశేషం మీా కం

టికి నీళ్లు తెప్పిస్తుంది !

కోతిలోని వర్షం.

అలకాపురిలోని మెలిక పెత

కండి.

3. మునగనిది కుద్దుంది!

19. తిరగేసి రోజూ నములుతూ ఉం

టారు.

23. 15 అడ్డాన్ని పికముతో కలిపితే చకోరం కనుపిస్తుంది.

26. జరిగిపోయినదాన్ని తెలిపేవిద్య.

27. 22 నిలువు ప్రతివ్యక్తి ఇది అయితీరాలి, తలక్రిందులుగా నైనా సరే!

## నిలువు

1. పాచి కప్పస్తే దొర్లించి జూద మాడి చూడండి.
2. ముక్కు!
3. "పర" కానిది ?
4. పేదరికములో దెబ్బతీస్తుంది.
5. ఎమైనా గట్టిదే!
7. వినము.
8. తలక్రిందులైన వృక్షవిశేషం.
10. శిఖ.
11. మూషిక.
13. సంగీతంలో కూడా ఈనుడికట్టులో ఈ మాట ఉన్నచోటే ఉన్న స్వరం.
14. దుబారా కానిది?
15. కత్తి.
17. నక్షత్రం.
18. నిలుపుతే నియమంగా నిలవండి, తిపి మీాకే తెలుస్తుంది !
19. పెనములోని మెలిక.
20. జంతువులకు ఇది లేదంటారు.

* 22. స్త్రీ.

23 పలుకు.

24. కోరినదానిలో అడవి !

25. వలయములోని నృత్యవిశేషం.

---

వెంటనే రత్న విడుస్తూ అతని పాదాల మీాదపడి 'నన్ను క్షమించండి. పొరపాటున మిమ్ముల్ని అవమానం చేశాను' అంది.

రత్నా నీకొకటి చెప్పడం. నేనెవరో తెలుసుకుంటే నువ్వెంత బాధపడావని తెలిస్తే అలాటూట అనేవాణ్ని కాదు. రత్నా అయినా యిందులో నీ తప్పేముంది చెప్పు. మన పెళ్లంతా చాలా తమాషాగ జరిగిపోయింది. నన్ను ప్రేమిస్తున్న ...మయిపోయింబడి నేను తిరుగుస్నానని నాకు తెలుసుకోవడం, నీవు ప్రేమిస్తున్నవాడు మరుగావున్నవాడే నని నీవు తెల్సుకో...వడం అంతా చాలా గమ్మత్తుగావుంది ' అన్నాడు రంగారావు.

ఏమయినా మీారు క్షమించానంటే నాకు తృప్తిలేదు ' అంది రత్న.

సరే అలాగే అనుకో, ఊఁ ఇహనయినా మరి. నారాణివి కదూ ' అన్నాడు రావు చిన్న పిల్లల్ని బుజ్జగిస్తున్నట్లుగా బుగ్గలు పట్టుకొని.

'అబ్బ పొండి ' అంది సిగ్గుతో అతని ఒళ్లో వాలిపోతూ రత్న.

'బాగానేవుంది నీ మర్యాద. ఇంత రాత్రిలో ఎక్కడికిపొమ్మంటావు. అందులో పక్కన నిన్నొదిలి పెట్టి' అన్నాడు రంగారావు నవ్వుతూ.

'అక్కడికి' అంది రత్న నవ్వుతూ మంచంవేపు చూపించి.

★

---

# గళ్ళ నుడికట్టు-5

## ఆధారాల పోటీ ఫలితం

శ్రీ బిసాకర్ల రామమోహనరావు, హైదరాబాదు, పంపిన ఆధారాల్ని ఉత్తమమైనవిగా నిర్ణయించి మా తొలి పోటీలో గెలుపొందినందుకు ఆయనను అభినందిస్తున్నాము. జూన్ 8 వ తేది సంచికలో ప్రచురించినట్లుగా శ్రీ రామమోహనరావుకు రు 5 లు బహుమతి పంపుతున్నాము.

శ్రీ రామమోహనరావు పంపిన ఆధారాలు ఇవి:

12. అడ్డము—అర్ధకోసం విరుక్కొన్నవిషరాలకి గూకురాయి (దీనికి మేము ఇచ్చిన అధారం—చెరుముకి రాయిలో అర్ధకివ్వవచ్చు). జవాబు—కిరాయి.

13. నిలువు—పసరాపులో పశేషము తే పోయినది చిత్రగిస్తారా? (దీనికి మేము ఇచ్చిన ఆధారము—తమరు చిత్రగిస్తున్నారా?) జవాబు—పరాకు.

ఈ పోటీలో పాల్గొని మాయీ ప్రయత్నంతో సహకరించిన పలువురు పాఠకులకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాము.

—సంపాదకుడు

## ఆధారాల పోటీ

ఈ నుడికట్టులో 6 అడ్డం మాటకు, 22 నిలువు మాటకు మేము ఇచ్చిన ఆధారాలకన్న మంచివని మీకు తోచినవి పంపండి. అన్నిటిలో ఉత్తమమైనవి పంపిన వ్యక్తికి రు. 5 లు బహుమతి ఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరి తేది జూన 25, 1960.

కవరుమీద 'నుడికట్టు ఆధారాల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి. తుది నిర్ణయం సంపాదకులదే. ఆ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు.

## 6-వ నుడికట్టుకు జవాబులు

